నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శనలో మౌంట్ బాసిల్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జనవరి 27వ తేదీ నుండి ఫిబ్రవరి 1 వరకు విజయవాడలో జరిగిన దక్షిణ భారతదేశ విజ్ఞాన ప్రదర్శనలు మల్లె బోయినిపల్లి దగ్గర ఉన్న మౌంట్ బాసిల్ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి మొదటి బహుమతి సాధించారని ప్రిన్సిపాల్ చటర్జీ తెలిపారు. గురువారం ఆ విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభి నందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుండి 1085 మంది విద్యార్థులు వివిధ రంగాలలో ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మా పాఠశాలకు మొదటి బహుమతి వచ్చిందని తెలిపారు.నేషనల్ ఫర్ కౌన్సిల్ మ్యూజియం నుండి రెండవ బహుమతి వచ్చిందన్నారు. క్యాష్ బహుమతి అందుకున్న మా విద్యార్థులు మరెన్నో విజయాలు సాధిస్తారని తెలిపారు. పాఠశాల సిబ్బందిని యజమాన్యం అభినందించింది.

పెద్దలకు పెద్దపీట

– సీఐటీయూ నాయకులు సత్తయ్య

నవతెలంగాణ జడ్చర్ల



2024 బడ్జెట్ పేదలకు బిస్కెట్లు పెద్దలకు కార్పెట్లు గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గత మాదిరిగానే ఇప్పుడు కూడా పేదలను మర్చిపోయింది కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల గురించి తాయిలాలు మాత్రం ప్రకటించింది. విద్య వైద్యం , కార్మికుల సంక్షేమం రైతులు వ్యవసాయ కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులను మర్చి పోయింది ఈ ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా వివరిస్తాయి పేదలను మర్చిపోయి పెద్దలకు పెద్దపీట వేస్తాయి క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రజలకు ఒరిగేదేమీ లేదు కేవలం ఎన్నికల ముంగిట తైలాలు ప్రకటించి పబ్బం గడుపు కోవటానికి ఇదొక మంచి అవకాశం అంతకన్నా మించింది లేదు వంట గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ నిత్యవసర వస్తు వుల ధరలు పెరిగే అవకాశం ఉందని సీఐటీయూ నాయకులు బీ సత్తయ్య అన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



దేశంలో మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యారంగం గూర్చి అబద్ధాలు మాట్లాడారని ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ అభిప్రాయపడుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యకు సంబంధిత ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ నుండి ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందని, తాము ఆయా వస్తువులపై జీఎస్టీ ఎత్తి వేయాలని కోరుతున్నామన్నారు. మంత్రి ప్రసంగంలో ఉన్నత విద్యారంగంలో విద్యార్థినీల గ్రాస్ ఎన్రోల్మెంట్ 28శాతం పెరిగిందనీ, సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43శాతం శాతంగా నమోదైందనీ ఇదే ప్రపంచంలో అత్యుత్తమమైనదనీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో స్కిల్ ఇండియాలో భాగంగా 1.4 కోట్ల మంది యువతను నైపుణ్యం కలిగిన యువతగా తీర్చిదిద్దామని చెబుతున్న ప్రభుత్వం దేశంలో ఎంతమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. నూతన మెడికల్ కళాశాలలుఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్న ప్రభుత్వం 2019లో నేషనల్ మెడికల్ కమీషన్ లో అనేక మార్పులను చేస్తూ తీసుకొచ్చిన చట్టం విద్యార్థులకు ఉరితాడుగా మారిందన్నారు. నూతన ఉన్నత విద్యాసంస్థలు,ఐటిఐలు,ఐఐటీలు, మెడికల్ కళాశాలలు,ఐఐఎం లు,ఎయిమ్స్ కళాశాలలు, ఏర్పాటు చేసినప్పటికీ ఆయా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పనకు నిధులు కేటాయించాలడం లేదన్నారు.

సీసీ రోడ్లుపనులు ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం పరిధిలోని లోని తిరుమల గిరి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుమల గిరి గ్రామ సర్పంచ్ నేనావత్ కోస్లీ,తిరుమల గిరి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాఘవేందర్ అలాగే పెద్ద బాయి తాండ గ్రామపంచాయతీ సెక్రటరీ వినయ్ బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్ నాయక్ ,తిరుమలగిరి గ్రామ వార్డ్ సభ్యులు కిషోర్,బుజ్జి, చంద్రమౌళి,తిరుపతి నాయక్ ,శ్రీశైలం, చందర్, పోచయ్య,తిరుమలయ్య,రవి, రాజు,భాస్కర్, చంద్రప్ప, చంద్రశేఖర్ బస్వరాజు, అంజయ్య మైసయ్య,బిచ్య,చెన్నయ్య, శ్యాం, బోజ్యా,దేవ్య,మోహన్ నర్సింలు నాగేష్ శ్రీను శంకర్‌లి పాల్గొన్నారు..

విద్య, వైద్యం పై ఎమ్మెల్యే దృష్టి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్య వైద్యం పై దృష్టి సాధించినట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గురువారం మధ్యాహ్నం ఆయన సందర్శించి ఆస్పత్రి అభివృద్ధి కి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలోని 3వ బ్లాక్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రి సిబ్బంది కి పలు సూచనలు చేసారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలన్నారు.రోగులకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ గారికి సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, డాక్టర్ రేఖ, డాక్టర్ స్వేత, డాక్టర్ మౌనిక, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులను ఘనంగా సన్మానం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గత ఐదు సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించి ,ప్రతిపక్ష పాత్రను పోషించిన ప్రజాప్రతినిధులు ధర్మాపూర్ సర్పంచి శ్రీనివాసరెడ్డి. చౌదర్పల్లి సర్పంచి శంకరమ్మ మణికొండ సర్పంచి బొంగు గంగన్న లను గురువారం పాలమూరు నియోజకవర్గ ఏపీ మిథున్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి. జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి. నాయకులు పాండురంగారెడ్డి. అచ్చు గట్ల అంజయ్య. రాజు గౌడ్. రఘురాం గౌడ్ .జాన్ శ్రీనివాసులు. నర్సింలు. శ్రీశైలం యాదవ్. బుడ్డన్న. తదితరులు పాల్గొన్నారు.

5న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- బాలానగర్.

ఈనెల 5వ తేదీన బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కమ్లి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచ్ల పదవీకాలం పూర్తి అయింది. ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శులు అధికారులు హాజరవుతారా ఎవరెవరు హాజరవుతారు తెలియదు.

ముగిసిన సర్పంచుల పదవీకాలం

నవతెలంగాణ- రాజాపూర్

బాలానగర్ మరియు రాజాపూర్ మండలంలోని గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని, గ్రామల అభివృద్ధి కోసం ఎంతో ఉత్సాహంతో అభివృద్ధి పయనంలో నడిపించారు. కష్టాలు గానీ తేలవకుండా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తు, ఎప్పుడు రాని అవార్డులు మీ కాలం లో జాతీయస్థాయి రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి అవార్డు లు పొందారు.గ్రామాన్ని ఉన్నత శిఖరంలో ఉంచి ఎనలేని సేవ చేసి విజయ వంతంగా ఐదు సంవత్సరాల పదవీకాలం ముగిసింది. సర్పంచులందరికి కొర్ర హాథీరామ్ నాయక్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదాన శిబిరానికి సిద్ధం కావాలి

రాజాపూర్ : మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరానికి సిద్ధం కావాలని ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తలు,లక్ష్మన్న అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రతి ఏటా ఫిబ్రవరి 3న మన మాజీ మంత్రి,ప్రియతమ నేత లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తూ వస్తున్న రక్తదాన శిబిరాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ శనివారం ఫిబ్రవరి 3వ తారీఖున ఉదయం 9 గంటల నుండి జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్స్ లో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమానికి అశేషంగా తరలి వచ్చి రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారమౌదామని తెలిపారు.

19న మహబూబ్ నగర్ న్యాయ యాత్ర

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి ఈనెల 19, 20, 21 తేదీల్లో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మహబూబ్ నగర్ న్యాయయాత్ర చేపడుతున్నారని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ ఫయాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో వంశీచంద్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రలో ఏ విధంగా ప్రజలు పాల్గొని మద్దతు పలికారో వంశీచంద్ రెడ్డి యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపొందుతారని, మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం మహబూబ్ నగర్ న్యాయయాత్ర బ్రోచర్లను ఫయాజ్ తదితర నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ ఫక్రుద్దీన్ ఖురేషి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఫాఫైసల్, రాష్ట్ర కన్వీనర్ పీర్ సాధిక్, రాష్ట్ర -కార్యదర్శి మహ్మద్ ఫహీం, ఖాజపాష, మహ్మద్ జియా, పాష తదితరులు పాల్గొన్నారు.

భరోసా ఇవ్వని మినీ బడ్జెట్

- ఎన్నికల ముందు భ్రమలు కల్పించేందుకే
- ఉపాధిహామీకి తగిన నిధులు
- పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదాపై మాట్లాడనీ మంత్రి
- కేంద్ర బడ్జెట్ పై పెదవులు విరుస్తున్న ప్రతిపక్షాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ బడ్జెట్ పేదలకు భరోసా కల్పించేలా లేదు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో కాయకల్ప చేసి బడ్జెట్ రూపొందించి దేశ ప్రజల దృష్టిని మర్చేందుకే బడ్జెట్ రూపకల్పన చేశారని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించి చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసేలా బడ్జెట్లో నిధులు కేటాయించారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి జాతీయా హోదా పై మాట్లాడకపోవడం పట్ల రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి





ఎన్నికల బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల బడ్జెటును తలపిస్తోంది. బడుగు బలహీన వర్గాల వారికి పట్ల ఏమాత్రం రాయితీలు కురిపించని ఈ బడ్జెట్ పెద్దల బడ్జెట్ గానే చెప్పవచ్చు. సోలార్ పేరుతో పేదలను భ్రమల్లో ముంచుతున్నారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా అతి తక్కువ నిధులు కేటాయించారు.ప్రాజెక్టుల కోసం కేటాయి ంచండి నిధులను చూస్తే పాత బకాయిలకే సరిపోతాయి. గతంలో ఇచ్చిన హామీలను అమలు కు కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవు. ప్రధానంగా కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ పాలమూరు రంగారెడ్డికిచ్చిన హామీని మరిచారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత కలిగిన రంగాలకు నిధులు పెంచాలని కోరుతున్నాం.

ఏ రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

ఆచరణకు సాధ్యం కానీ బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణకు సాధ్యం కాదు.ఏడాదిలో రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామన్న పాలకులు 15 ఏళ్లలో 70 లక్షలే ఎందుకు నిర్మించారు. ఇప్పటికైనా కేంద్రం బడ్జెట్ రూపకల్పనలో బడుగు బల హీన వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొ ందించాలని గుర్తు చేస్తున్నాం.

బాల్ నరసింహ, సీపీఐ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెట్టిన బడ్జెట్



బీజేపీ ప్రకటించిన బడ్జెట్ ప్రజా ఉపయోగం లేకు ండా ఉంది. ముఖ్యంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా ప్రయోజనం ఏమి లేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో నాటి మంత్రి సుష్మా స్వరాజ్ ఇచ్చిన హామీ గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు.

బాలాజీ సింగ్ ఠాగూర్
జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కర్నూల్

పేదలకు ఒరిగిందేమీ లేదు



కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. కోటీశ్వరులు శతకో టీశ్వరులుగా మారారు. కటిక దరిద్రులు గుడిసెల్లో నివసిస్తున్న వారు అడుక్కుతినేవారు రోజురోజుకు పెరిగి పోతున్నారు. ఇక ఈ ప్రభుత్వాన్ని కొనసాగించడం సరి కాదు.

సతీష్ మాదిగ ,సామాజిక ఉద్యమకారుడు

బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపాలి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపాలి. మోదీ ప్రాధాన్యత కలిగిన రంగాలను బలోపేతం చేయడానికి ఒక మేరకు నిధులు కేటాయించారు. బడుగు బలహీన వర్గాలకు చేయూత అందించేలా బడ్జెట్ లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి మహిళలు వ్యవసాయం వంటి ప్రాధాన్యత కలిగిన రంగాలకు నిధులు పెంచేలా చర్యలు తీసుకోవాలి.

లక్ష్మారెడ్డి మాజీ మంత్రి

ఓటాన్ ఎకౌంటు బడ్జెట్ ప్రజల కోసమే



సమకాలీన సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. 20045 వరకు సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ బడ్జెట్ నిలబడింది. ముఖ్యంగా యువత మహిళలు రైతులు దృష్టిలో పెట్టుకొని

శాంతి కుమార్ ,బీజేపీ రాష్ట్ర కోశాధికారి

బీజేపీపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు



కేంద్రంలో బీజేపీ అధికారంలోకి 10 అయ్యింది. ఇప్పటివరకు పేదల బతుకులు మారలేదు. రైల్వే స్టేషన్లు బస్టాండ్ పరిధిలో ఇప్పటికీ అడుక్కతనే పరిస్థితుల నుకున్నాయి.

కుమార్,
బీఎస్పీ నాయకులు నాగర్ కర్నూల్

కొత్త సీసాలో పాత సారా



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కొత్తదనం లేదు. కొత్త సీసాలో పాత సార పోసినట్లుగా ఉంది. ముఖ్యంగా లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి పేదల అభివృద్ధిని మరుస్తున్నారు. ప్రజలను అప్పుల్లో ముంచు తున్నారు. ప్రజలు ఏ సామాజిక వర్గం వారు ఎంతమంది ఉన్నారో వారికి అంత బడ్జెట్ కేటాయించాలి.

వంగ లక్ష్మణ్ గౌడ్, జనసేన నాయకులు

ప్రతి విద్యార్థి కుటుంబంలో తెలుగు దినపత్రిక ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మహబూబ్ నగర్



చదువుతున్న విద్యార్థుల కుటుంబాలలో తెలుగు దినపత్రిక తప్పక ఉండాలని, ఉత్తమ విద్యార్థిగా ఎదగడానికి పత్రికలు చదవడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యా యాత్ర లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని మాడ్రన్ హైస్కూల్ లో జరిగిన ఎమ్మెల్యే ఆత్మీయ కానుక డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను పట్టణం లోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 557 మంది పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించి ఆయన మాట్లాడారు. రాష్ట్రం లోనే కాదు, దేశం లోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలనే లక్ష్యంతో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఈరోజు ఉచితంగా పేద విద్యార్థులకు అందించడం జరిగింది అని ఆయన చెప్పారు. తప్పకుండా ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉపయోగిస్తే ప్రతి విద్యార్థి 10-20 శాతం అధికంగా మార్కులు సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నలుబై రోజులు మీరు కష్ట పెడితే భవిష్యత్తు మీదే అని, మీకు మంచి ఫలితాలు రావడమే కాకుండా మీ ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుందని ఆయన చెప్పారు. మాతృభాష లో తప్పకుండా అందరూ పట్టు సాధించాలి అంటే తప్పకుండా మాతృ భాష లో వార్తాపత్రికలు , పుస్తకం పఠనం చేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని, అందుకు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసే గ్రంథాలయానికి ఒక లక్ష రూపా యలు ఫండ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 2 కోట్ల రూపాయల ను ఖర్చు చేసేందుకు అవకాశం ఇచ్చారు అని ఆయన చెప్పారు. సంపన్నులకు దొరికే సాంకేతిక పరిజ్ఞానం , ఉచితంగా పేద విద్యా ర్థులకు అందించాలనే సంకల్పంతో ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నాం.. ఇప్పుడు విద్యార్థులకు పోటీ తోటి విద్యార్థులు కాదు అని వారు ప్రపంచం తో పోటీ పడుతున్నారని ఆయన చెప్పారు . కదిలే బొమ్మలు, 2డి/3డి టెక్నాలజీ తో రూపొందిన ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ వందల మంది కృషి ఫలితమే అని ఆయన చెప్పారు.ఉద్యోగులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఐటి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు విద్యా మిత్ర లో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్, ఎస్ఎంఓ దుంకుడు శ్రీనివాస్, బాలు నాయక్, రాజేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, హనీఫ్ అహ్మద్, మాడ్రన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు దత్తు, విజయ్ కుమార్, యం.డి ఇబ్రహీం, సేవియా నాయక్, శైలజ, వనజ, జగదీశ్వర్ రెడ్డి, జహిదా బేగం, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్ : సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల



జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింలు, మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని వారిని వెంటనే పర్మినెంట్

16వ తేదీన జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరపబోయే గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం లో కార్మికుల సమక్షంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను మార్చుతూ 4 లేబర్ కోడ్ లుగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారని ఈ చట్టం వలన కార్మికులు పర్మనెంట్ కాకుండా, ఈఎస్ఐ,పిఎఫ్, ప్రసూతి చట్టం గ్రాట్యూటీ లాంటి సదు పాయాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఇలాంటి చట్టాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ధరల పెరుగుదల నియంత్రణ చేయాలని 8 గంటల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కమిటీ నాయకులు తెలుగు సత్తయ్య, కృష్ణ మాట్లాడుతూ,దేశవ్యాప్త సమ్మె ఈ నెల 16న జరుగుతున్నదన్నారు.జడ్చర్ల మున్సిపల్ కార్మికులు కూడా ఆరోజున ర్యాలీలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ గారికి వినతి పత్రం అందజేశారు,, ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు ఎం మహేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ,గిద్దశంకర్, అంజమ్మ, దేవమ్మ,యాదమ్మ, వాటర్ సప్లై ఫిట్టర్ యాదయ్య,ఎలక్ట్రీషన్ జంగయ్య, డ్రైవర్ శివ,పాండు, అరుణ్ కుమార్, విద్యాసాగర్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు

అన్ని వర్గాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలు కులమతాలకతీతంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్ని వరుగాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చేందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గా చలో పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమానికి మండల అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడరు. దేశ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తద్వారా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి అన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా మార్గదర్శకత్వంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాలను మండలంలో ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినంక మొదటిసారిగా మిడ్జిల్ మండల కేంద్రంలో వచ్చిన శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా షాల్లో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, బుడ్డన్న ,పార్లమెంట్ మీడియా కన్వీనర్ తిరుపతి రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, భాస్కర్, శేఖర్ , గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ,నాయకులు వెంకట్ రెడ్డి,భీమయ్య, లక్ష్మణ్, మహేష్ , నరేష్, అంజి, చంద్రశేఖర్, కోస్గి రాములు ,ఆంజనేయులు, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఐకి ఘన సన్మానం



నవతెలంగాణ- జడ్చర్ల

నూతన సీఐ ని సన్మానించిన బీసీ రక్షకదళ రాష్ట్ర అధ్యక్షుడు జక్క చంద్ర మోహన్ జడ్చర్ల మండల నూతన సిఐ ఆదిరెడ్డిని జడ్చర్ల బీసీ రక్షక్ దళ రాష్ట్ర అధ్యక్షుడు జక్క చంద్ర మోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా శాలు వాలతో ఘనంగా సన్మాని ంచారు. శాంతిభద్రతలను కాపాడేందుకు తమ వంతుగా సహకరి స్తామ న్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, రమేష్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రాక్టికల్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కళాశాల కరస్పాం డెంట్ విజేత వెంకట్ రెడ్డి స్వాగతం పలికి ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొదటి స్పెల్ లో భాగంగా 17 కళాశాలల్లో జనరల్ ప్రాక్టికల్స్, 10 కళాశాలల్లో ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతున్నట్లు వారు తెలిపారు. కళాశాల సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గం నుండి 12 గం. వరకు, మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం.ల వరకు నిర్వహించాలన్నారు. గురువారం ఉదయం జనరల్ 648 విద్యార్థులకు గాను, 631 మంది విద్యార్థులు హాజరు కాగా, 17 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు,. ఒకేషనల్ 1139 విద్యార్థులకు గాను, 1036 మంది విద్యార్థులు హాజరు కాగా, 103 మంది విద్యార్థులు రాలేదని తెలిపారు. మధ్యాహ్నం జనరల్ 541 విద్యార్థులకు గాను, 528 మంది విద్యార్థులు హాజరు కాగా, 13 మంది విద్యార్థులు హాజరు కాలేదని, ఒకేషనల్ 1097 విద్యార్థులకు గాను, 1054 మంది విద్యార్థులు హాజరు కాగా, 43 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. ఆయన వెంట హ్యాపీ సిబ్బంది ఉన్నారు.

కేసీఆర్ కు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు



వనపర్తి రూరల్ : నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గజ్వేల్ శాసనసభ్యుడిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు గెలిచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా గురువారం నాడు హైదరాబాద్లో అసెంబ్లీలో స్పీకర్ చాంబర్లో వనపర్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకె అందజేసి ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు

నవతెలంగాణ

2

మనుగడ తెలుగు దినపత్రిక

వనపర్తి

శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

నేటి బాలలు ఆశయాలను నెరవేర్చుకోవాలి



వనపర్తి రూరల్ ;వనపర్తి జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ నందు గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల రక్షణ చట్టాలు హక్కుల పైన అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాలల సంరక్షణ అధికారి సురేందర్ హాజరై ఆయన మాట్లా డుతూ చదువుకునే ప్రతి అమ్మాయి అబ్బాయి జీవితంలో ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు. సున్నా నుండి 18 సంవత్సరాల లోపు వయసుగల ప్రతి ఒక్కరు బాలేలేనని బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీపీయూ సోషల్ వర్కర్ నరేందర్ సిహెచ్ఎల్ వర్కర్ రవిరాజు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గులాం హుస్సేన్ ,ఉపాధ్యాయులు బాలరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

గొంతు కోసి కన్నతల్లిని చంపిన యువకుడు

నవతెలంగాణ -పెద్దమందడి



పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలోని బండమీది తండాలో దారుణం.ఇంట్లో జరిగినా చిన్నపాటి గొడవకి ఆవేశంతో కన్నకొడుకు కన్నతల్లిని గొంతు కోసి చంపిన దుర్ఘటన గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బండమీది తాండలో చోటుచేసుకుంది. పెద్దమందడి ఎస్సై హరి ప్రసాద్ కథనం ప్రకారం పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామం బండమీది తండాకి చెందిన వడ్త్యవత్ రాజు తన తల్లి అయిన చిన్నమ్మ(50)ని గురువారం ఉదయం ఇంట్లో ఉన్న కత్తిపీట సహాయంతో గొంతు కోసి చంపినాడు అని తెలిపారు. రాజుకు హైదరాబాద్ లో గల ప్లాట్ ను అమ్మే విషయంలో బార్య భర్తలు గొడవపడగ తన తల్లి చిన్నమ్మ బార్యకే సపోర్టు ఇస్తుంది అనే విషయం మనసులో పెట్టుకొని చంపడం జరిగిందని వారు తెలిపారు. మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారని వారు తెలిపారు. సంఘటన స్థలాన్ని కొత్తకోట సిఐ రత్నం పరిశీలించి, వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు.

నేడు పాలమూరు న్యాయ యాత్ర



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు ,అమర చింత మండలాల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి ప్రారంభం చేయనున్నట్టు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .పాలమూరు పునరుజ్జీవం కోసం పాలమూరు న్యాయ యాత్ర ఈరోజు అమరచింత, ఆత్మకూరు పట్టణాల్లో ఉంటుందని ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .మధ్యాహ్నం నాలుగు గంటలకు అమరచింత పట్టణంలో, అదేవిధంగా సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపాలిటీ లోని కానాపురం తోట దగ్గర నుండి ఇటీ పాదయాత్ర ప్రారంభమై పట్టణంలోని ఇందిరా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి, కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్ర నుండి చౌరస్తా దగ్గర సభ ఏర్పాటు చేశామన్నారు. ఆయా పార్టీ నాయకులు అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు . కార్యక్రమానికి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కే నాగరాజ్ గౌడ్, ముఖ్య నాయకులు హాజరౌతున్నట్టు తెలిపారు. కావున మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇటి కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు.

లక్ష్మయ్య కు ఘన నివాళి



నవతెలంగాణ - వీపనగండ్ల

ఉమ్మడి మండలంలోని బెక్కెం గ్రామానికి చెందిన లష్కర్ లక్ష్మయ్య కు చిన్నంబాయి, మండల జడ్పీటీసీ కేసి రెడ్డి, వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, కొప్పునూరు, సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో లస్కర్ గా పనిచేస్తున్న లక్ష్మన్న మంచి మనసున్న మనిషి అని చిన్నంబాయి మండల చివరి ఆయకట్టుకు సాగునీటి కోసం నిజాయితీగా పనిచేశాడు. నేడు ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమైన విషయన్నారు. రైతంగానికి తీరని లోటు అని వారు అన్నారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. వీరి వెంట నాయకులు వెంకటేష్ దండోరా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీచరే..... స్వీపరు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో గత ఆరు నెలల నుండి స్వీపర్ లేకపోవడంతో పాఠశాల బాధ్యతలు నిర్వహిస్తున్న టీచర్ ప్రమీల తానే స్వయంగా పాఠశాలలు శుభ్రపరుస్తూ, పాఠశాలను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఆమే విలేకరులతో మాట్లాడుతూ.. గత ఆరు నెలల నుండి స్వీపర్ బంద్ కావడం జరిగింది.నేను సిటీ టీచర్ నుండి ఇన్చార్జిగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నాను. పూర్తి బాద్యత తీసుకున్నాను కావున అన్ని పనులు నేనే చేసుకుంటున్నాను, కావున ప్రభుత్వం స్పందించి పాఠశాల కు స్వీపర్ ను కేటాయించాలని ఆమె కోరారు.

నేడు బిఆర్ఎస్ పార్టీ సమావేశం

ఆత్మకూరు;నేడు మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్ నందు పార్లమెంటు ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ,శ్రీను వాస్ గౌడ్ ,నిరంజన్ రెడ్డి ,లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి ,ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,అంజయ్య, మొదలగువారు హాజరవుతున్నాట్టు తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు , జేడ్పీటీసీ, సింగల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి : మల్లు రవి





నవతెలంగాణ - వనపర్తి రూరల్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్లో గురువారం ఏర్పాటుచేసిన ప్రజా కృతజ్ఞతా సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోటీలో ఉన్న సమయంలో కొన్ని వార్డులకు కొన్ని గ్రామాలకు పోలేకపోయిన కొందరు కార్యకర్తలను కలవలేకపోయినా గొప్ప మనసుతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించారని మీయొక్క రుణాన్ని నేను మరువలేనని నన్ను నమ్మి పనిచేసిన మీ అందరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో సర్పంచుల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం నేడు సర్పంచుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మొన్నటిదాకా స్థానిక మంత్రిగా కొనసాగిన వ్యక్తి కి తిరుపతి వెళ్లేందుకు కార్యకర్తలకు సహాయం చేసిందన్నారు. నేనేనని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే వ్యక్తి నేడు ఎన్ని కబ్జాలకు పాల్పడితే బెంజ్ కార్లు తిరిగే అవకాశం ఉంటుందో దీనికి సమాధానం ఆయన చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఇస్తాను సారంగా మాట్లాడితే అంతకు రెండింతలు మాట్లాడాల్సి వస్తుందని మీరు గుండుసూదితో కూర్చుంటే మేము గడ్డపారతో కొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అధికారంలో లేనప్పుడే నేను భయపడలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్న విషయాన్ని మర్చిపోకూడదని ఆయన అన్నారు రానున్న కాలంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ నియోజకవర్గంలో నేనున్నానని ఆయన అన్నారు సమవృజ్జి కాదన్న నాయకుడు నేడు ఓటమిపాలై విశ్రాంతి తీసుకుంటున్నాడని భార్యల మేడలో నగలు అన్ని అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు చెల్లించలేని మీరు సర్పంచుల బాగు గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఆయన అన్నారు 14 ఎకరాలు ఉన్న మంత్రి నేడు వందల ఎకరాలు ఏ విధంగా సంపాదించారు తెలపాలన్నారు ప్రతి పనికి ప్రతి సంతకానికి ప్రతి టెండర్లకు లంచం తీసుకున్న ఘనత మంత్రిదేనని నేను ఆ విధంగా లంజాలు తీసుకోకుండా పనిచేస్తానని ఆయన అన్నారు

రాష్ట్ర అధికార ప్రతినిధిమల్లు రవి మాట్లాడుతూ

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బరులు నేనే ఉంటానని ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీనామా చేస్తానని నిన్ననే పార్లమెంటుకు పోటీ చేసేందుకు దరఖాస్తు చేశానని నేడు ఈ సభకు రావడం జరిగిందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ తరఫున మెగారెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఛాలెంజ్గా తీసుకొని గెలిపించడం ఆశించదగ్గ విషయమని ప్రజలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పోలీసులతో కేసులు పెట్టించిన టిఆర్ఎస్ నాయకులు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవ్వడం అందరికీ శుభ సూచకమని అని అన్నారు ఇలాంటి ఉన్నత పదవులు ఎక్కడినుంచో రావని ప్రజల ఆశీర్వాదంతోనే ఇలాంటి పదవులు అయినా పొందుతామని ఆయన అన్నారు గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజాభవన్ చుట్టూ కంచె నిర్మించి ప్రజలకు ప్రభుత్వ పాలనకు దూరం చేశారని నేడు అలాంటి ఇబ్బంది ఏమీ లేకుండా కంచెను తొలగించి సమస్యలను తెలుసుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు రాజ్యాంగాన్ని మార్చాలని చెప్పిన కేసీఆర్ నేడు రాజకీయాలకు దూరమవుతున్నాడని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజాభవానికి ఎవరు వచ్చేవారు కాదని నేడు ప్రజాభవానికి ప్రతిరోజు ఒక జాతర మాదిరిగా ఉంటుందని ఆయన అన్నారు నేడు ముఖ్యమంత్రి తో పాటు వారి సమస్యలకు సంబంధించిన అందరూ మంత్రాలను అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకుంటున్నారని ఆయన అన్నారు మన నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవాలంటే మన నియోజకవర్గానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఉన్నాడని మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి నన్ను ఎంపీగా గెలిపించి ఢిల్లీలో అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి పథంలో మన ముందుంటామని ఆయన అన్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని ఢిల్లీలో జెండా ఎగరవేసే విధంగా చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు

శివసేన రెడ్డి మాట్లాడుతూ

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేస్తుందని ఆయన అభినందించారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలు మొట్టమొదటగా కాంగ్రెస్ కార్యకర్తలకు అందుతాయి అని తధానంతరం అర్హులైన వారందరికీ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. నేడు రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు బి ఆర్ ఎస్ బిజెపి లోపాయి కారి ఒప్పందం ద్వారా పనిచేస్తుందని మనదేశంలో కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్ల మంచి ఫలితాలు వస్తున్నాయని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు శ్రీరాముడు కేవలం బిజెపి పార్టీకే కాదని భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,తైలం శంకర్ ,ధనలక్ష్మి జయమ్మ, చిట్టెమ్మ ,ఎంపీపీలు మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి

నవ తెలంగాణ - వనపర్తి రూరల్



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి గురువారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ ద్వారా జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. నెల రోజుల లో వనపర్తి జిల్లాలో బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై ఎఫ్ఐఆర్ జారీ చేశారు. 101 మంది బాల కార్మికులను విముక్తి కలిగించడం జరిగిందని అందులో 83 మంది బాలురు 18 మంది బాలికలు ఉన్నారని వీరిని సీ డబ్ల్యూసీ వెల్ఫేర్ సెంటర్ వారికి అప్పజెప్పడం జరిగిందని బాల కార్మికుల యొక్క యజమానులకు బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేయరాదని జిల్లాలో బాల కార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఆమె కోరారు చిన్నపిల్లలు వెట్టి చాకిరికి గురికాకుండా చూడాలని కింద పిల్లల ముఖంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు జిల్లాలో ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిని శారీరకంగా మానసికంగా లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే పోలీస్ స్టేషన్కు గాని పోలీసు అధికారులు కానీ లేదా 1098 లేదా వందకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు ఈ సమాచారం అందించిన వారి యొక్క పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు బాల కార్మిక వ్యవస్థను నిర్మించడానికి ఆపరేషన్ స్మైల్ 10 బృందాలతో పని చేసిందని పనిచేసిన పోలీసు అధికారులకు సిబ్బందికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై అంజాద్ హెడ్ కానిస్టేబుల్ సుగుణ కానిస్టేబుల్ ఆంజనేయులు స్వామి నరసింహ తదితరులు పాల్గొన్నారు

గద్వాల-వనపర్తి మీదుగా డోర్నకల్ వరకు రైల్వే లైన్



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జిల్లా చిన్నారెడ్డి నివాసంలో గురువారం నాడు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్వాల నుండి వనపర్తి మీదుగా డోర్నకల్ కు కొత్త రైల్వే లైన్ పనులను చేపట్టడానికి లైన్ క్లియర్ అయిందని ఆయన అన్నారు. వనపర్తి ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ఈ రైలు మార్గం గద్వాల టు మాచర్ల రైల్వే లైన్ గద్వాల్ నుండి ఆరేపల్లి కడుకుంట్ల వనపర్తి గోపాల్పేట నాగర్కర్నూల్ కల్వకుర్తి దేవరకొండ మీదుగా డోర్నకల్ వరకు 296 కిలోమీటర్లు భూమి సర్వే పూర్తయిందన్నారు. కల్వకుర్తి నుండి మాచర్ల వరకు 192 కిలోమీటర్ల రైల్వే లైను ఇంకో రోడ్డు ద్వారా వేయడం జరుగుతుందని వారన్నారు. ఈ రైల్వే లైన్ కొరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే రిప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారని ఆయన అన్నారు ముఖ్యమంత్రి కే ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాజీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి , పిసిసి సభ్యులు కిరణ్ కుమార్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, కౌన్సిలర్ పద్మ ,పరశురాం రాగి ,వేణు ,జయమ్మ,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ స్థానికుడికే ఇవ్వాలి

- స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పార్లమెంట్ టికెట్ అవకాశం స్థానికులకు కల్పించలేదు
- డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య టీపీసీసీ డాక్టర్ సెల్ స్టేట్ వైస్‌ప్రెసిడెంట్

నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



గాంధీభవన్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా, డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ఎంబీబీఎస్, ఎంఎస్ జనరల్ సర్జన్ , రిటర్నింగ్ ఆఫీసర్ కి కాంగ్రెస్ పార్టీ,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి అప్లికేషన్ ఇవ్వడం జరిగిం దన్నారు.1991 నుండి ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ ఆర్గనైజ్ లో చాలా చురుకుగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో ఉద్యమాలను అలుపెరుగని పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగమై పనిచేశారు, గత 20 సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా దరఖాస్తులు చేసుకున్న టికెట్టు వచ్చినట్టు వచ్చి మళ్లీ రలేకున్న కూడా కాంగ్రెస్ పార్టీలో పని చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు టి పి సి సి డాక్టర్, సెల్ వైస్ చైర్మన్‌గా,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంతో చురుకుగా పనిచేశాను. కాబట్టి ఇప్పుడు, 30 సంవత్స రాలుగా డాక్టర్ గా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాగా, ఉన్నప్పుడు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాలలో, ఎందరికో, నిరుపేదలకు వైద్య సేవలు అందించి, ఇంత అంతః అని డిమాండ్ లేకుండా తక్కువ ఫీజులతో ఎందరో అభాగ్యుల ప్రాణాలను కాపాడి సేవలందించిన విషయాన్ని పార్లమెంటు స్థానంలోని ఉన్న ప్రజలు ఇప్పటికీ మర్చిపోని పరిస్థితి ఉన్నది. కాబట్టి, ప్రజాదారణ ఉన్నటువంటి, వ్యక్తి కి ఇప్పుడు నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానం నుండి డాక్టర్ మాణిక్యాల చెన్నయ్యగా నాకు, టికెట్ ఇస్తే ఊహించని రీతిలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అకాండ విజయం సాధించి రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేసే అవకాశంఇవ్వాలన్నారు. స్థానికుడైన నాకు అందరికీ సుపరిచితుడైన నేను నాకు టికెట్ ఇస్తే విజయం ఖాయం అని మీడియా ద్వారా అధిష్టానాన్ని కోరారు.

4 తరగతి ఉద్యోగులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలోని గిరిజన వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో కళాశాల వసతి గృహాలలో పనిచేసే వంట మనుషులు కామాటి నాలుగో తరగతి ఉద్యోగులకు వంట పద్ధతులు ఆహార భద్రత వసతి గృహాల పరిశుభ్రతపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం శ్రీనివాసులు తెలిపారు గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ డైరెక్టర్ నరసింహారెడ్డి ఆదేశానుసారం జిల్లాలోని వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో కళాశాల వసతిగృహాలలో వంట మనిషి కామాటి నాలుగో తరగతి ఉద్యోగులకు రుచి శుచి ప్రకారం వంట పద్ధతులు ఆహార భద్రత వసతి గృహాల పరిశుభ్రతపై అవగాహన సదస్సును ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బాలుర వసతిగృహం అధికారి ఎం పవన్ కుమార్ ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

దంతనూర్ జీపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ పంచాయితీ ఏర్పాటుకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేశారని సర్పంచ్ శ్రావణిజమ్ములు అన్నారు.గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంను ప్రస్తుత ఎమ్మెల్యేను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. దంతనూర్ గ్రామానికి గత 60 ఏండ్ల పాలనలో లేని అభివృద్ధి నిధులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో మాజీ ఎమ్మెల్యే ఎంతో సహకరించినందుకే సాధికారత సాధ్యమైందని వెల్లడించారు.ఆల సహకారంతో నిర్మించిన జీపీ భవనాన్ని మధుసూదన్ రెడ్డి ప్రారంభి ంచారు.అనంతరం సంక్షేమం కోసం,ప్రజల అభివృద్ధి కోసం ఆరాటం చెందిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ ప్రవీణ్ రెడ్డిని అభినందించారు.కార్యక్రమంలో మండల,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వీరెడ్డి పర్వత్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామ సర్పంచ్ పదవి ముగించడంతో ముచర్లపల్లి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులతో నాలుగు సార్లు ఉత్తమ అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డికి , 5వ వార్డ్ నెంబర్ దార రాధాకృష్ణ గారిని నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ దార బంగారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరేటి ఆంజనేయులు, శివకుమార్ యాదవ్, రాఘవేంద్ర గౌడ్, వెంకట్, నారాయణ, కె.నాగరాజు యాదవ్, డీ.బంగారు, దార ప్రవీణ్, నిలేష్ గౌడ్ కె.విష్ణు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30 ఎం యాక్ట్ అమలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజులపాటు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 30ఎ పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు సభలు సమావేశాలు నిర్వహించరాదని ఆమె తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కలిగించే విధంగా చెట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. దీనికి జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఆమె కోరారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపైన చెట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన బడికిని రాములు తండ్రి పెంటన్న వయసు 55 ,అను ఇతను పురుగుల మందు తాగి చనిపోయినట్లు ఆత్మకూరు ఎస్సై వి నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతుడి భార్య బడికినీ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన భర్తకు మద్యం తాగే అలవాటు ఉన్నది, రోజు సాయంత్రం పూట త్రాగి సంసారం విషయంలో నాతో గొడవ పెట్టుకునే వాడని ఆమె ఫిర్యాదులు పేర్కొన్నది. గురువారం ఉదయం అందజ 9 గంటల ప్రాంతంలో సంసారం విషయంలో గొడవ పెట్టుకున్నారు. ఆమె పొలం కు వెళ్లిన సందర్భంలో ఇంటి దగ్గర ఉన్న బడికిలి రాములు ఇంటిదగ్గర ఉన్నాడు, ఉదయం 11గంటల ప్రాంతంలో ఆమెకు వరుసకు చిన్నాయన రామచంద్ర య్యా వచ్చి నీ భర్త ఏదో మందు తాగినట్టు తెలిపారని ,అప్పుడే నేను వచ్చి చూడగా కిందపడి ఆయాస పడుతుండెను. అప్పుడే నేను మరియు నా మరిది బాలకృష్ణ, నల్లబోతుల తిరుపతి ముగ్గురం ఆటోలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగు ఆ యిన చికిత్స కోసం మహబూబ్నగర్ తీసుకువెళ్లమని తెలుపగా అంబులెన్సు మహబూబ్నగర్ తీసుకువెళ్లినట్లు, అక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి నా భర్త అప్పటికే చనిపోయినట్లు తెలిపారు..కావున ఆమె భర్త మరణానికి ఎలాంటి అనుమానాలు లేవు అన్నట్లు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు ఎస్సై వి నరేందర్ పేర్కొన్నారు

ఫిబ్రవరి 4న (సి ఓ ఇ. సెట్) పరీక్ష

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో 2024-2025 ప్రవేశ పరీక్షకు ఈనెల 4వ తారీఖు ఆదివారం రోజు (సి ఓ ఈ సెట్) నిర్వహించనున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని మరియు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్/జెసి (జి) కొల్లాపూర్ ప్రిన్సిపల్ జి జోష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. కొల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష రాయవలసిన పరీక్ష సమయానికి గంట ముందుగానే చేరుకోవాలని వారు పేర్కొన్నారు. హాల్ టికెట్లు ఆన్లైన్ లో అందుబాటులో ఉన్నాయని www.tswre is ac.in వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని వారు తెలిపారు.

7న ఉచిత కంటి చికిత్స శిబిరం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈనెల 7న ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాల మిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోనా పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలన్నారు. రోగులకుపై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయిం చుకుని, కంటి ఆపరేషన్‌కు అర్హులై ఉంటేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గడ్డివాము దగ్ధం..

కోడేరు : మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవికి చెందిన గడ్డివామును గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారని ఆయన తెలిపాడు. దీంతో రూ.30వేల ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపాడు. ఎండాకాలం సమీపిస్తుండడంతో పశువుల మేత కొరకు నిల్వ ఉంచిన గడ్డివా మును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో నష్టం వాటిల్లిందని వాపోయాడు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

వంగూరు : కస్తూరి ఫౌండేషన్ సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం కస్తూరి ఫౌండే షన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పని చేస్తుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత ఎల్పీజీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా జిల్లాలో వంట గ్యాస్ కనెక్షన్ లేని తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఉచిత ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఉజ్వల కమిటీ చైర్మన్ ఆదేశాల ఉత్తర్వుల మేరకు జిల్లాలోని ఎల్పీజీ గ్యాస్ కలెక్షన్లు లేని తెల్ల రేషన్ కార్డుదారులు తమకు సమీపంలో గల ఎల్పీజీ డీలర్లకు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డులను ఇచ్చి ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ఈ పథకం ద్వారా తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలు కూడా ఎల్పీజీ సిలిండర్ ప్రయోజనం పొందవచ్చని. ఈ పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన బీపీఎల్ నివసిస్తున్న మహిళలు ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు అర్హులని తెలిపారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

కందనూలు : అఖిల భారత యువజన సమైక్య నూతన గోడ క్యాలెండర్లను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సహగృహంలో ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ ఎన్నో ఉద్యమాలు నిరుద్యోగుల ఉపాధికై ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, గత తెలంగాణ ప్రభుత్వం చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వక చాలా విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారేడు శివ శంకర్, బి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధుగౌడ్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాల పీరు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

వంగూరు : మండలంలోని గాదరా గ్రామంలో వైకుంఠదామంను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. తుమ్మలపల్లి గ్రామపంచాయతీ వంగూరు గేట్ సమీపం దగ్గర ఉన్న మల్లు అనంత కాలనీలో హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్ రావ్, తిరుమలగిరి సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీ లక్ష్మమ్మ, తుమ్మలపల్లి సర్పంచ్ అల్వాల్ రెడ్డి, లక్ష్మమ్మ, నిరంజన్, ముఖేష్, రాజశేఖర్ రెడ్డి, సలేశ్వరం ప్రశాంత్ రెడ్డి, గడ్డమీది లక్ష్మయ్య, శివశంకర్, ఎంపీడీవో విజయభాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించాలి

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ

కల్వకుర్తి : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యారంగానికి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు.

-టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక..

కల్వకుర్తి మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పాండయ్య, ప్రధాన కార్యదర్శిగా నెహ్రూ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య గౌడ్, శశికళ, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్, కార్యదర్శిగా ఆంజనేయులు, రాజు, సుజాత, ప్రసన్న, దేవీలాల్ చౌహన్, కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామేశ్వరయ్య, చిన్నయ్య, శంకర్, బాలరాజు, సీనియర్ నాయకులు ఏపీ.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం మల్లెపల్లి జగన్ దరఖాస్తు

కల్వకుర్తి : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది మల్లెపల్లి జగన్ గాంధీ భవన్‌లో గురువారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏండ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని, నా సేవలను గుర్తించి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పనిచేస్తూ కాంగ్రెస్ శ్రేణులకు అండగా ఉంటానన్నారు. ప్రజాసేవయే పరమావధిగా తనదైన శైలిలో కాంగ్రెస్‌కు ఎంతో సేవలు అందించినట్లు ఆయన పార్టీ అధిష్టానానికి వివరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రవి నరేష్ ఉన్నారు.

కల్వకుర్తి ఎస్సైగా మాధవరెడ్డి

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి ఎస్సైగా మాధవరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ వీఆర్‌లో విధులు నిర్వహించిన ఆయనను కల్వకుర్తికి బదిలీ చేస్తూ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన రమేష్ నాగర్‌కర్నూల్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైని కల్వకుర్తికి చెందిన పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. నిరంజన్, రామచందర్, శ్రీనివాసులు, సురేష్, అశోక్, సిరాజ్ తదితరులు కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాజకీయ నాయకులు, జర్నలిస్టు మిత్రులు సహకరించాలన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేత ఆవంచ

తిమ్మాజిపేట : టాలెంట్ టెస్ట్ పోటీలలో మండల పరిధిలోని ఆవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజేతగా నిలిచింది. సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ గురువారం తిమ్మాజీపేట హైస్కూల్‌లో నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్ష సన్నద్ధతకు ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని, విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంచుతుందన్నారు. ఈ పోటీలలో ఆవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి.నిఖిత ప్రథమ స్థానం, తిమ్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.అరవింద్, వి.అశ్వంత్ ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల సోషల్ టీచర్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివా సరెడ్డి, సునీత, కవిత, సుశీల తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

స్టడీ సెంటర్‌ని ప్రారంభం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో 22వ వార్డ్‌లో బజాజ్ షో రూమ్ పైన స్టడీ సెంటర్‌ని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో కౌన్సిలర్స్ తీగల సునేంద్ర , నిజాం , కావలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర్‌కు సన్మానం



నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్న ఈశ్వర్‌లాల్‌కు డాక్టర్ పట్టా పొందారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.రామచంద్రం ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన కళాశాలలో పని చేస్తున్న అతిథి అధ్యాపకులు ఈశ్వర్ లాల్ టీచింగ్, నాన్ టీచింగ్ తరపున సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థి, ఉస్మానియా యూనివర్సిటీలో రెండు పీజీలతో పాటు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల ఇక్కడి నల్లమల్ల ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు వెంకటయ్య, రవి, నరసింహారావు, అశోక్ నరసింహ, అశోక్, జాన్‌బాబు, లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ కృష్ణ, గోపాల్, బాలరాజ్, శివ, కిరణ్, గోపాల్, వెంకటస్వామి, మల్లేష్ ముంతాజ్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే షీ-టీమ్ లక్ష్యం

- అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో షీ-టీమ్స్ జనవరి 2024లో షీ-టీంకి 17 పిటిషన్లు రాగా దాంట్లో 5 ఎఫ్ఐఆర్, 1 పెట్టీ కేస్ చేసి మిగిలిన 9 మందిని కౌన్సిలింగ్ చేశామని, మహిళలు, బాలికలు, విద్యార్థిని లు వేధింపులకు గురైనట్లు అయితే వెంట నే జిల్లా షీ-టీమ్ నెంబర్ 87126576 76 లేదా డయల్ 100కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఏఎస్పీ సీహెచ్.రామేశ్వర్ గురువారం తెలిపారు. జిల్లాలో ఉన్న షీ-టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలు, ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థినిలకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ-టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తామన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ-టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ-టీమ్ వాట్సప్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, మీకు తెలియకుండా షీ-టీమ్ పోలీసులు విద్యా సంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్‌లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుందని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీ-టీమ్‌ను లేదా పోలీసులను సంప్రదించవచ్చాలన్నారు. అలాగే ఈ నెలలో ఉమెన్ సేఫ్ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఏపీ సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్‌లో మన జిల్లా నుంచి 50 పాఠశాలలు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో జిల్లా షీ-టీమ్ సిబ్బంది పాల్గొని అవగాహన కల్పిస్తూ ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. షీ-టీమ్స్ సిబ్బంది షీ-టీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవిటిజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పింస్తామన్నారు.

రేపటి నుండి అభయుడి బ్రహ్మోత్సవాలు

- ఆంజనేయస్వామి ఆలయ చరిత్ర
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి..





నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేటలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి. రేపటి నుండి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ప్రతి మంగళ, శనివారాలు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అర్చనలు, అభిషేకాలు, పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తారని ఆలయ ఈవో సత్యచంద్రా రెడ్డి తెలిపారు.

ఆంజనేయ స్వామి దేవాలయ చరిత్ర..

నిజాం నవాబు వద్ద పనిచేస్తున్న దానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన వాస్తు శిల్ప కళాకారులైన బ్రహ్మరాయులు భోజరాయిలు, సింగరాయలు అను ఈ ముగ్గురు అన్నదమ్ములు అనేక భవనాలను నిర్మించారు. అందుకు నిజాం నవాబు ఊరుకొండపేట ఉత్తరాన ముగ్గురు అన్నదమ్ములకు 1500 ఎకరాల భూమి బహుమతిగా ఇవ్వగా వారు ఒక్కొక్కరు 500 ఎకరాల చొప్పున పంచుకొని తమ పేర్లమీదుగా గ్రామాలు నిర్మించుకున్నట్లు స్థల పురాణం చెబుతోంది. వాస్తు శాస్త్ర నిపుణుడైన పెద్దవాడు పశ్చిమ దిశలో బ్రహ్మరాయపల్లి, మధ్యముడు భోజరాయపల్లి, చిన్నవాడు తూర్పున సింగరాయపల్లిగా గ్రామాలు నిర్మించుకున్నారు. కాలక్రమేనా భోజరాయపల్లి తగుల పడిపోగా, ఆ ఊరికి ఉత్తరాన గట్టుపక్క ఇప్ప చెట్ల మధ్య భోజరాయలు గట్టు ఇప్పలపల్లి నిర్మించగా, పాత ఊరు ప్రాంతాల అమ్మపల్లిగా వెలసింది. నేడు అది కనుమరుగు కాగా అక్కడ ఆంజనేయస్వామి దేవాలయం మాత్రమే గుర్తుగా మిగిలింది. భోజరాయలు ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని ఉరుకొండ పేట హనుమాన్ గుట్టకు పశ్చిమాన పిల్లిగుండ్ల వైపు ఒక పెద్ద విగ్రహం మలచి తలేరు కట్టిన బండిపైన గట్టు ఇప్పలపల్లికి తరలిస్తుండగా నేడు ఊరుకొండపేట ఆంజనేయ స్వామి దేవాలయం ఉన్న చోటికి రాగానే బండి ఇరుసు విరిగి పోవడంతో కొత్త బండిని పూజించి దానిపై విగ్రహాన్ని పెట్టి కింద ప్రయత్నించిన బండి కదలలేదు. ఆ రాత్రి ఊరుకొండ పేట బ్రాహ్మణుడికి ఆంజనేయ స్వామి కలలోకి వచ్చి తాను ఇక్కడే నిలుస్తానని చెప్పడంతో ఊరుకొండ పేట గ్రామస్తులకు తెలపడంతో వారు శిలను అక్కడే ప్రతిష్ఠించి దేవాలయాన్ని నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది.

రేపటి నుండి బ్రహ్మోత్సవాలు..

శనివారం ఉదయం ఊరుకొండపేట చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహం నుండి ఉత్సవ మూర్తిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయ ప్రవేశం.

4న ఆదివారం రాత్రి గజవాహన సేవ, భజనలు, ప్రదోశ పూజలు.

5న సోమవారం రాత్రి (తెల్లవారితే మంగళవారం) ప్రజలు, రథోత్సవం.

6న బుధవారం ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం.

7న గురువారం అర్చనలు రాత్రికి నెమలి వాహన సేవ.

8న శుక్రవారం స్వామివారికి రాత్రికి పల్లకి సేవ.

9న శనివారం స్వామి వారికి పూజలు చక్రతీర్థ స్నానం, స్వామీ వారికి అభిషేకం, అష్టోత్తర నామములు మంత్ర పుష్పం. సాయంత్రం ఉత్సవ విగ్రహం దేవాలయం నుండి ఊరుకొండ పేట బ్రహ్మశ్రీ కీ.శే. చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహమునకు మంగళ హారతులు, వాయిద్యాలతో స్వామివారు చేరుటతో ఉత్సవాల ముగింపు జరుగును.

జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..



శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించాం. బ్రహ్మోత్సవాలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

– సత్య చంద్రారెడ్డి, దేవాలయ ఈవో

సర్పంచ్‌లకు సన్మానం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని రంగాపూర్ తండా గ్రామపంచాయతీలో 5ఏళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుకు ఘనంగా గ్రామ ప్రజలు సన్మానించారు. 5ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సాధక బాధలు స్థితిగతులపై చర్చించారు. గ్రామ ప్రజలు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తారబాలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు వెంకటేష్, లలితా బాలు, లక్ష్మీ గాంధీ, గోరి, లక్ష్మి దసురు, సెక్రెటరీ వినోద్ కుమార్, రవీందర్, తిరుపతి, బాలు, హతిరాం, లోక్యానాయక్, చావలి, అంబాలి, లక్ష్మి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : గ్రామ అభివృద్ధిలో రాజకీయాల అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వెల్దండ మండల గ్రామ పంచాయతీ వీడ్కోలు అభినందన సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం వెల్దండ మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గాన్ని పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీటీసీ ఉమా విజయేందర్ రెడ్డి, ఎంపీఓ సునీత, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, నిరంజన్, కృష్టారెడ్డి, ఎర్రశీను, నారాయణరెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లి : గ్రామాలలో ప్రజలకు గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు చేసిన సేవ శాశ్వతంగా నిలుస్తుందని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమావేశం హాలులో వివిధ గ్రామాల సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీడీవో భాస్కర్, తహసిల్దార్ మురళీమోహన్, సింగిల్ విండో చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకట్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

తాడూర్ : మండలం కేంద్రంలో సమావేశ మందిరంలో సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీవో గంగ మోహన్ మాట్లాడుతూ సర్పంచ్ పదవులతో పాటు ఉన్నత పదవులను దక్కాలని మీరు చేసిన గ్రామ అభివృద్ధి స్థిర స్థాయిలో నిలిచిపోతుందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రమీల, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని పలు గ్రామాలలో గురువారం సర్పంచ్‌లకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని తిమ్మాజీపేట, గోరిట, కొడుపర్తి, నేరాలపల్లి గ్రామాలలో సర్పంచులు నరసింహారెడ్డి, వేణుగోపాల్ గౌడ్, మురళీధర్ రెడ్డి, ఉమాదేవిలను పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సన్మానించి, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు దయాకర్ రెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీ, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, ఎంపీటీసీ లీలావతి, జెట్టి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు వినయ్, రాఘవేందర్, హంస లేఖ, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల పరిధిలోని రాచేపల్లి గ్రామంలో అన్ని రకాలుగా అభివృద్ధిపరిచి గ్రామాన్ని ప్రగతి పథంలో నిలిపిన సర్పంచ్ గంగాపురం విజయమ్మ పాండురంగారెడ్డి మీ శ్రమ వెలకట్టలేనిదని రాచాలపల్లి గ్రామ ప్రజలు బుధవారం అభినందనలు కురిపించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సీపీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య గ్రామ యువకులు, పాల్గొన్నారు.







దళితులపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- తాడూర్

దళితులపై దాడి చేసిన పట్టాపరుల కృష్ణయ్య గౌడ్‌పై చర్య తీసుకోవాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని ఏడిదర్పల్లి గ్రామంలో దళితుడైన కర్నే రవిపై దాడి చేసిన పట్టపర్ల కృష్ణయ్య గౌడ్‌పై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం ఏడిదర్పల్లి గ్రామంలో జనవరి 28న చాపల ఫ్రై షాప్, కాడ చికెన్ ఫ్రై చేయించడానికి వెళ్తే అక్కడే పట్టపర్ల కృష్ణయ్యగౌడ్ బైకు ఉండడంతో బైకుకు తాకితే నా బైకు ఎందుకు తాగినవని ముల్లకట్టతో దాడి చేశాడన్నారు. ఆ గ్రామంలో ఇప్పటికీ కుల వ్యవస్థ అంటరానితనం దళితులపైన దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే పౌర హక్కుల దినం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పటపరుల కృష్ణయ్య గౌడ్‌పై చర్య తీసుకోవాలని, కులం పేరుతో దూషించి అవమానపరిచాడన్నారు. ఈ విషయం ఇన్ని రోజులు కావస్తున్న జిల్లా యంత్రాంగం ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్, ఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించి దళితులైన కర్నే రవికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో ఇప్పటికీ గౌడవాడలో దళితులు నడపకూడదని గౌడ్స్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంట నే చర్యలు తీసుకొని దళితుడైన రవికి న్యాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవా లని కోరారు. కార్యక్రమంలో కర్ని శేఖర్, కర్ణ మల్లేష్, సంఘమును కురుమయ్య, కాశన్న, రాములు, భీముడు పాల్గొన్నారు.



బ్రెయిన్ ట్యూమర్‌తో యువకుడు మృతి

తిమ్మాజిపేట : బ్రెయిన్ ట్యూమర్‌తో ఆస్పత్రి పాలై చికిత్స పొందుతూ తిమ్మాజిపేటకు చెందిన జోగు శివ(35) అనే యువకుడు మృతి చెందాడు. చిన్న వయసులోనే అకాల మరణం చెందిన శివ మృతితో మృతుడి కుటుంబంలోనూ తిమ్మాజిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు.. ఇటీవల అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని ఓ ఆసుపత్రికి వెళ్ళిన శివకు బ్రెయిన్ ట్యూమర్ ఉందని వెంటనే హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్‌లోని సాయికృష్ణ న్యూరో ఆస్పత్రిలో జనవరి 25న చేరాడు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. శివ అందరితో కలిసి మెలిసి ఉండేవాడని చిన్న వయసులోని అకాల మరణం చెందడం పట్ల అతని మిత్రులు కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడికి భార్య శివాని, ఏడాదిలోపు కూతురు ఉన్నారు. శివ కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు పరామర్శించి ఓదార్చారు.

నేటి నుంచి గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు వీరే



ఉప్పునుంతల : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో సర్పంచుల కాలం ఐదేండ్లు పూర్తి కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల ద్వారా గ్రామాలలో కొనసాగించాలని ఆదేశాలు జారీ చేయగా ఉప్పునుంతల మండలం పరిధిలో 27 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పై స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తూ ప్రభుత్వ అధికారులు ఉత్తర్వులు జారీ చేయగా గ్రామపంచాయతీ కేటాయించిన అధికారుల పేర్లు ఇలా.. ఉప్పునుంతల-లక్ష్మణ్‌రావు, వెల్టూర్-నరేందర్, ఉప్పరిపల్లి-సైదులు, తిరుమలాపూర్-హమేదోద్దీన్, తిప్పాపూర్-ప్రభావతి, తాడూరు-నారాయణ, సూర్యతండా-అమృత, సదగోడు-సందీప్ రెడ్డి, అయ్యవారిపల్లి-భరత్ కుమార్, సీబీతాండ-వినోద్, దాసర్లపల్లి-సాయి, దేవదారికుంట తండా-టీ పాషా, ఈరట్యాపల్లి-సరస్వతి, గువ్వలోనిపల్లి-సుదర్శన్‌గౌడ్, కంసానీపల్లి-చంద్రశేఖర్, కంసానీపల్లి తాండ-జయమ్మ, కొరటికల్-మంజుల, లతీపూర్-తబితారాణి, లక్ష్మాపూర్(పీజీ)-సునీత, మామిళ్ళపల్లి-శంకరమ్మ, మర్రిపల్లి-రవి, మొల్గర-వినోద్ వర్మ పెద్దాపూర్-సుజాత, పెనిమెళ్ళ-సాయికృష్ణ, పిరాట్వానిపల్లి-సుమతి, పుర్యా తండా-రాజేశ్వర్‌రెడ్డి, రాయిచేడు-అలివేలమ్మలను నియమిస్తూ ప్రభుత్వం అధి కార వర్గాలు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. చెక్ పవర్ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్‌కు ఉన్నట్లుగా అధికార వర్గాలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లురవిని కలిసిన సీ.రాముడు



ధరూరు : మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మల్లురవి నియ మితులైన సందర్భంగా గురువారం నియోజకవర్గంలోని సీఎస్జీ ఫంక్షన్ హాల్‌లో జోగుళాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని కాంగ్రెస్ కేకేసి ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు పూలే బొకేఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే



ధరూర్ : హైదరాబాదులో అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే గా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన సంద ర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి , అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

75 మంది బాలకార్మికులకు విముక్తి

- ఎస్పీ రితిరాజ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం దాడులు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 75మంది బాలకార్మికులను గుర్తించి వారిని పని నుంచి విముక్తి కలిగించడం జరిగిందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్.రవి పర్యవేక్షణలో ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం జిల్లా లోని పట్టణాలలో, గ్రామాల పరిసరాలలో బట్టల షాప్‌లలో, ఆటో మొబైల్ షాపుల్లో, కిరణాల షాప్ లలో పని చేస్తున్న 75 మంది బాల కార్మికులను గుర్తించడం జరిగిందని, ఇందులో 43 మంది అమ్మాయిలు ఉండగా 32 మంది బాలురు ఉన్నారని పేర్కొన్నారు. వారిని డీసీపీఓలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నలుగురు బాలురను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. ఎవరైనా జిల్లా లో బాల బాలికల ను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తమ చిన్నారుల మంచి భవిష్యత్‌కు తల్లి దండ్రులు తోడ్పడాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కి, 1098 కి కానీ కాల్ చేసి వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

- విద్యార్థుల ముఖాముఖీ కార్యక్రమంలో.. ఎంపీపీ , జెడ్పీటీసీలు



గట్టు : విద్యార్థులు మంచిగా చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ బాసు శ్యామల, ఎంపీపీ విజయ్ కుమార్‌లు అన్నారు. గురువారం మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముఖాముఖీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై విద్యా ర్థులతో వారు ముచ్చటించారు. వారి జీవిత లక్ష్యాలను అడిగి తెలుసు కొని బావి తరాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అడిగి తెలుసుకుని పారిశుద్ధ్యం పై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, తదితర సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి రెండు లక్షలు మంజూరు చేసి పాఠశాల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని జెడ్పీటీసీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివరించారు. గట్టు మండలం పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పదో తరగతి తర్వాత సలహాలు తీసుకొని కాలేజీలో గురు కుల పాఠశాలలో అప్లికేషన్ పెట్టి సీటు సాధించాలని అన్నారు. ఉన్నత శిఖరాలను అధిరో హించినప్పుడే ఉపాధ్యా యులు, పాఠశాలకు, గ్రామానికి పేరు వస్తుందన్నారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోరాదని, పెళ్లిళ్లు చేస్తే రాబోయే రోజుల్లో ఎన్నో అనార్థాలు జరుగుతాయని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రతిఒక్కరూ ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, అప్పుడే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాసుశ్యామల, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరసింహులు, సర్పంచ్ సిద్ధి రామప్ప, మైనార్టీ అధ్యక్షులు ఆలీ , రైతుబంధు సమితి అధ్యక్షులు సురేష్ , బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి , నరేష్, నర్సిములు , తిప్పయ్య పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఉపాధ్యాయులు , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

- జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు



గట్టు : సర్పంచ్‌ల సేవలు మరువలేనివి అని జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు అన్నారు. సర్పం చ్‌ల పదవీ కాలం ముగియడంతో గురువారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామ ంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి నిరంతరం సేవలం దించి గుర్తింపు పొందారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్లు చేసిన అభివృద్ధి పనులకు గత ప్రభుత్వ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో చాలమంది సర్పంచులు అవస్థలకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం అప్పులు తెచ్చి సామాగ్రి బిల్లులు చెల్లించారన్నారు. చేసిన అప్పులు కట్టలేక నానా ఇబ్బందు లకు గురవుతున్నారని అన్నారు. అభివృద్ధి పథంలో నడిపించిన సర్పం చులకు గ్రామస్తులు ఎప్పుడు మర్చిపోరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేకేసీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, భీమేశ్, శ్రీను, రఘు, రాము, రాహుల్, మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం..

గట్టు మండలం బల్గేర గ్రామ పంచాయితీ కార్యాలయంలో జెడ్పీటీసీ బస్సు శ్యామల ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను సన్మాని ంచారు. గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్ విజయవంతంగా పూర్తిచేసుకొని పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సర్పంచ్ హనుమంత నాయుడికి ,ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లకు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాసు హనుమంతు నాయుడు, ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, పంచాయతీ సెక్రెటరీ సురేష్, ఉప సర్పంచ్ మొగిలి హనుమంతు, గ్రామ స్తులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ పిలుపునిచ్చారు. గురువారం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండలంలోని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించి సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా కార్మికు లను శ్రమ దోపిడీ చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్పత్తిని సృష్టించే కార్మిక వర్గానికి ఉత్పత్తి ఫలాలు దక్కనీయకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు మాత్రం దేశ సంపదను ధారాదత్తం చేస్తుం దని విమర్శించారు. సంపద వికేంద్రీకరణ జరగకపో వడంతో శ్రామికుల ఆదాయం తగ్గి కొనుగోలు శక్తి నశించి ప్రజలు దారిద్రంలోకి వెళ్లి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని సంపద సృష్టించే కార్మికులకు ఆ సంపదపై హక్కు లేకపోవడం ఏమిటని ప్రశ్ని ంచారు. సమాజంలో సామాజిక అసమానతలు తగ్గాలన్న ఆర్థిక అసమానతలు తగ్గాలన్న సమాజంలో సంపద వికేంద్రీకరణ జరగాలని, ఆ దిశగా జరిగే ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పాల్గొని కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రంగన్న , నరేష్చ, పరుశురాం,శివ,ప్రవీణ్,తిరుపతన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించాలి : ఏఐపీకేఎస్



నారాయణపేట టౌన్ : గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే ప్రారంభించి, డీడీలు చెల్లించిన ప్రతి రైతుకు గొర్రెలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 7 తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) నాయకులు పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సీపీఐ (ఎంఎల్ మాస్ లైన్)పార్టీ జిల్లా కార్యాలయం భగత్ సింగ్ భవన్లో గురువారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా ఆఫీస్ బ్యానర్స్ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటొ ండ్డి అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీడీలు చెల్లించిన ప్రతి గొర్రెల కాపరులకు గొల్ల కురుమలకు యాదవులకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ రాము మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు, యాదవులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకం లో దాదాపు 9 నెలల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులు అప్పులు చేసి డీడీలు చెల్లించారన్నారు. నారాయణపేట జిల్లాలో 7,186 మంది రైతులు డీడీలు చెల్లించారని, ఇందులో గత ప్రభుత్వం 1,276 మంది రైతులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేసి చేతులు దులుపుకున్నట్లు పేర్కొన్నారు. మిగతా 5,910 మంది రైతులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యాదవ సోదరులకు లబ్ధి చేకూరు తుందనుకున్న పథకం నీరు గారిపోయిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని డీడీలు చెల్లించిన ప్రతి రైతుకు గొర్రెల పంపిణీ చేయాలని, ఇంకా మిగిలి ఉన్న రైతుల ద్వారా డీడీలు కట్టిం చుకుని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క గొర్రెల కాపరులకు పథకాన్ని వర్తింప జేయాలన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు కొనసా గిస్తామని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర రైతాంగానికి రెండు లక్షల రుణాన్ని ఏకకా లంలో మాఫీ చేయాలన్నారు. రైతుబంధు డబ్బులను ఒకటి రెండు ఎకరాల వరకు మాత్రమే రావడం జరిగిందని, మిగతా రైతులందరికీ డబ్బులను జమచేయాలన్నారు.కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ, బాలకృష్ణ ,ఏ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ : సీడబ్ల్యూసీ



ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాట మీద ఉండే పార్టీని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్ద జట్రం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న్యాయ యాత్ర ప్రారంభించారు. మండలంలోని అవుసలో పల్లి, బిజ్వార్ ,పులిమామిడి గ్రామాలలో పాలమూరు యాత్ర కొనసాగింది. బిజ్వార్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి గా చూడాలన్నారు. వీటికోసం ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి రాబోయే ఎంపీ ఎన్నికలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీలను ప్రజలు గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేసిందని , త్వరలోనే మరో రెండు గ్యారెంటీలు అమల వుతాయన్నారు. పులిమామిడి గ్రామ సర్పంచ్ సురయ్య గౌడ్ ఒక మంచి నాయకుడని కొని యాడారు. అంతకుముందు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలో అందరూ కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో పాదయాత్ర చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు . రాహుల్ గాంధీ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన వాటిలో ప్రభుత్వాలు ఏర్పడ్డా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, టీపీసీసీ కల్లుగీత సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్, జిల్లా నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి , అయూ బ్ ఖాన్ , బాల్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం నాయకులు రవికుమార్, బాలకృష్ణారెడ్డి, ఊట్కూర్ మండల మాజీ ఎంపీపీ మణెమ్మ , ఊట్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , ఎల్కూటి లక్ష్మీకాంత్ రెడ్డి , జనార్దన్ రెడ్డి , మోహన్ రెడ్డి, ఓబ్లా పూర్ సత్యనారాయణ రెడ్డి , లింగం , మల్లేపల్లి అశోక్ , చందాపురం రవికుమార్, పెద్ద జట్రం విజయ్ సింహారెడ్డి , పార్ల మహమ్మద్ హుస్సేన్ , ఎస్ వెంకటేష్ , నాసిర్, పులి మామిడి సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పెద్ద సూర్య గౌడ్, బిజ్వార్ నాగేష్ గౌడ్, పగిడి మారి బస్వరాజ్ గౌడ్‌లతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథ) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్



నారాయణపేట టౌన్ : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజా పంథ) పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ఐ ఎఫ్ టి యూ జిల్లా కార్యదర్శి బి. నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలో సత్యనారాయణ దేవాలయం దగ్గర గురువారం ట్రాలీ ఆటో వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సిములు అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్య వక్తలుగా వారు హాజరై మాట్లాడుతూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2019లో తీసుకొచ్చిన రోడ్ సేఫ్టీ బిల్లును రద్దు చేయాలని అన్నారు. ఆటో కార్మికులు కష్టపడి ఆటోలను ఫైనాన్స్ లకు తెచ్చుకొని నడుపు తున్న వారికి రోజుకు మూడు, నాలుగు వందల రూపాయలు వచ్చే పరిస్థితి లేదని, ఇన్సూరెన్స్ లేదని, ఫిట్నెస్ లేదని రకరకాల కారణాలతో ఆర్టీవో, పోలీసులు ఆటో వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఫైనాన్స్‌లకు ఆటోలు తెచ్చుకొని నెలనెల ఆటో డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వాళ్లకు వచ్చే మూడు నాలుగు వందలతో కుటుంబాన్ని గడపడం భా రంగా ఉన్న పరిస్థితుల్లో జరిమానాలు వేయడంతో ఇబ్బందిగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ లేదని, ట్రాఫిక్ రూల్స్ అమలు చేయాలని పోలీసులు ఆటోలను రోడ్డు పక్కన ఆపడానికి వీల్లేదు అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులపై అధికారుల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ట్రాలీ ఆటో యూ నియన్ నాయకులు ఐ ఎఫ్ టీయూ అనుబంధంగా ఇక ముందు కొనసా గుతా మని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్మికులందరికీ ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం అన్నిరకాల సమస్యల పరిష్కారానికి కార్మికులకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాలీ ఆటో వర్కర్స్ నాయకులు విజయ్, మల్లేష్, సయ్యద్, రవి, బాలు, భీమేష్, లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, అన్వేష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళి



గట్టు : గద్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ , గద్వాల్ తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు కోటేష్‌తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసు కున్న గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నా యుడు స్వగృహం చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారుల పాలన

ఉండవల్లి : పంచాయతీరాజ్ శాఖ నిర్వహణ బాధ్యతలు శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల చేపట్టారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులతో పాటు అధికారులు భాగస్వా ములు కానున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం , నర్సరీలలో మొక్కల పెంపకం, డ్రైనేజీలు తదితర సమస్యల పై ప్రత్యేక అధికారుల నిఘ తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.సర్పంచ్‌ల పదవీబాధ్యతలు ముగియడంతో ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ప్రత్యేక అధికారులు పాలనలో కొనసా గేందుకు మండల స్థాయి అధికారులు పంచాయతీ పరిధిలో, జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి బాధ్యతలు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

పంచాయతీ కార్యదర్శుల సమావేశం ..

గ్రామాల్లో అభివృద్ధి పనులు పరిరక్షణ బాధ్యత ప్రత్యేక అధికారుల కిందికి వచ్చాయి పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని మానపాడు మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనులను నూరు శాతం పూర్తి చేయాలని, నర్సరీ లోని జర్మనేషన్ వచ్చే విధంగా మొక్కలను పరిశీలించాలని, ఉపాధి పనులు కొనసాగించాలని, కూలీలకు గిట్టుబాటు కూలి పడే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఏవైన సమస్యలు వస్తే వెంటనే ప్రత్యేక అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిసిబ్బంది, టెక్నికల్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అయిజలో అడ్డగోలు నిర్మాణాలు





అయిజ : పట్టణ పురపాలక మైలోన్ గడ్డ అంబా భవానీ గుడి వెనకాల అదేవిధంగా కర్నూల్ టు రాయచూర్ రోడ్ లో ఇదేవిధంగా కమర్షియల్ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీలను కబ్జా చేసి నిర్మాణాలు ఒకవైపు సాగుతుంటే.. మరోవైపు పట్టణంలో అనేకచోట్ల ఎలాంటి సెట్‌బ్యాక్ కూడా వదలకుండా నిర్మాణాలు సాగుతున్నాయి. నిబం ధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టారు. టీఎస్ బీపాస్ చట్టాన్ని తుం గలో తొక్కి అక్రమ నిర్మాణాలు పట్టణంలో మూడు పువ్వులు ఆరుకాయలుగా జరుగుతున్నాయి. పట్టణంలో అనేక చోట్ల కమర్షియల్ నిర్మాణాలు అధికంగా ఉండడంతో ఎవ్వరు కూడా కమర్షియల్ పర్మిషన్ తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పరిస్థితి నెలకొంది. రెవెన్యూ , మున్సిపాలిటీ అధికారులు, నిర్మాణాలను రోజూ చూస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్



ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు విద్యాభివృద్ధికి పాటు పడాలని విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం మానవపాడు ,ఉండవల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానో ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉత్తీ ర్ణత పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎఫ్ వన్ ఎఫ్ టు ఎఫ్ త్రీపై సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత విద్యాధి కారుల ఆదేశాల మేరకు.. ప్రభుత్వం ఉన్నతి పథకం తీసుకొ చ్చిందని, దీంతో విద్యాభివృద్ధి కొనసాగించేందుకు ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ , ప్రాథమిక కొన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నారాయణపేట

శుక్రవారం | ఫిబ్రవరి 2, 2024 | www.navatelangana.com

ఫిబ్రవరి 16న అంగన్వాడీ, ఆశాల సమ్మె



ఊట్కూర్ : ఫిబ్రవరి 16న దేశవ్య సమ్మెలో భాగంగా గ్రామీణ బందులో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ , ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీఓకి సమ్మె నోటీస్ ఇచ్చారు. మక్తల్ మండలంలోని కర్నే పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కి వేర్వేరు ప్రకటనలో సమ్మె నోటీసును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ ,ఇందిరా,యశోద, అమీనా, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆశాలకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని, అట్లాగే ఎన్ఆర్ ఎ చ్ ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని కోరారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శిమంజుల, రాగ సుధా, మల్లమ్మ డీ. విజయలక్ష్మి, రాధిక, శ్రీలత, టి చంద్రకళ ఆశా వర్కర్స్ యూనియన్ నాయ కురాలు గోవిందమ్మ,ఇందిరా, యశోద, అమీనా బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ లో ...

మండల కేంద్రమైన ఊట్కూర్ లో సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 16న సమ్మెలో అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొనాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ఊట్కూర్ : టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టుబడిన సంఘటన మక్తల్ మండలంలో చోటుచేసుకుంది. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం .. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మక్తల్ మండల పరిధిలో చిట్యాల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి చిట్యాల గ్రామ శివారులో నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు పేర్కొన్నారు. వ్యక్తులు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న డ్రైవర్, ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

మరికల్ ఎస్సై మురళికి సన్మానం



నవ తెలంగాణ- మరికల్

మరికెల్ మండల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే మురళిని గురువారం మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పూల మాల ,శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షుల హరీష్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జె మల్లయ్య, కాటే కొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, కేడీఆర్, వార్డ్ నెంబర్ కే నాగరాజు, జి గోవర్ధన్, దేవర ఇంటి కట్టప్ప, గోరకాజా, జి మల్లేష్, రామకృష్ణారెడ్డి, జంగిడి రవి, జంగిడీ ఆంజనేయులు, కే మహేష్, రామకృష్ణ, బైసన్ రఘు, మంగలి రఘు, ఎస్సీ సెల్అధ్యక్షులు గుప చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అధిక ఎరువుల వాడకం తగ్గించాలి

- వ్యవసాయ అధికారిణి నర్మదా



కందనూలు : నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి, చందైపల్లి మరియు శ్రీపురం గ్రామాల్లో వరి పంటలను వ్యవసాయ అధికారిణి నర్మదా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా 40శాతం వరి నాట్లు వేయాల్సిందిగా గుర్తించడం జరిగింది. ఇప్పటివరకు ఎనిమిది వేల పైగా వరి పంటను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వరి నాట్లు వేసే సమయంలో అధిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. ఆకిరి దిక్కిలో సగం బస్తా డీ ఏ పి,ఒక బస్తా యూరియా,10 కేజీ ల పొటాష్ ఎరువు లను వేయాల్సిందిగా సూచించారు. అధిక ఎరువులు వాడకం వలన నేల వాతావరణ కాలుష్యంతో పాటుగా ఖర్చు పెరుగుతుందని, దిగుబడిలో నాణ్యత ఉండదని సూచించారు.



ఊర్కొండ ఎసై లెనిన్‌కు ఘన సన్మానం

ఊరుకొండ : ఊరుకొండ మండల ఎస్సై డీ.లెనిన్ ను మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి(డీ ఎస్ అర్), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గురువారం ఎస్సై లెనిన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సై లెనిన్ గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని.. ఉద్యోగ రీత్యా మరిన్ని ఉన్నత

సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యులకు వీడ్కోలు

నవ తెలంగాణ - మరికల్

మండలంలోని పెద్ద చింతకుంట తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల పదవీకాలం జనవరి 31తో పూర్తి కావడంతో మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో గురువారం రైతు వేదిక దగ్గర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కే.శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచి బాలచంద్రి, వార్డు సభ్యులు శివ కేశవులు, గట్టు, రాజు, నర్సిములు, మునేష్, మల్లేష్, యశోద, అర్చనలకు గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచి, వార్డు సభ్యులు ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు తమ పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించినందుకు చిరు కానుకగా సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు సంతోష్ కుమార్, అశోక్ కుమార్ రెడ్డి, దేవేందర్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్, ఆంజనేయులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో పన్ను బకాయిలను వసూలు చేయాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలోని 3 మున్సిపాలిటీల్లో అన్ని రకాల పన్ను బకాయిలను వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్ల సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఆస్తి పన్నులను మార్చి నెలాఖరు లోపు వసూలు చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా ఆస్తి పన్ను లక్ష్యాలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, మున్సిపల్ దుకాణ సముదాయాల అద్దె బకాయిలను వెంటనే వసూలు చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ పై కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయించాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. మున్సిపాలిటీల్లో కొనసా గుతున్న ప్రగతి పనుల గురించి ఇంజినీర్లను అడిగి తెలుసు కున్నారు. అభివృద్ధి నిర్మాణ పనులను వేగిరం చేయాలని చెప్పారు. కొత్తగా చేపట్టే పనులకు ప్రతిపా దనలను సిద్ధం చేయాలని ఇంజినీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత, ఇంజినీర్ మహేష్, ఇంచార్జి మేనేజర్ మహమ్మద్ యూసుఫ్, ఆర్ ఐ అజీమ్, మక్తల్, కోస్గి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ

నారాయణపేట టౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్ పీ హెచ్ ఎస్ గ్రౌండ్ స్కూల్లో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటి నుంచి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని, క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ చేస్తే షీ టీమ్ నం. 87126 70398 కాల్ చేసి ధైర్యంగా తెలపాలని కోరారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజ్, సమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.



30, 30 (ఎ) పోలీసు యాక్టు అమలు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఫిబ్రవరి 29 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. దీని ప్రకారం పోలీసు అధికా రు లకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని కోరారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

ఎస్పీని కలిసిన ఎస్ఐలు



నారాయణపేట టౌన్ : నూతన ఎస్ఐలు గా బాధ్యతలు తీసుకున్న నారాయణపేట ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు, దామరగిద్ద ఎస్సై ఏ.వసంత, మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి, మరికల్ ఎస్సై కె.మురళి, ధన్వాడ ఎస్సై రమేష్ లు గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించాలని ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించి వారికి భద్రతా, భరోసా కల్పించాలని సూచించారు.

శాంతికి చిహ్నం బుద్ధుడు

- వనపట్లలో బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ
- వనపట్ల గ్రామ సర్పంచ్ రజితా మన్యప్ రెడ్డి

కందనూలు : సమాజ శాంతి దూత, ప్రేమ అహింసా, కరుణ జ్ఞానం, తాత్విక బోధనలకు చిహ్నం బుద్ధుడని , ఆయన చూపిన మార్గం చిరస్మరణీయమని ఆయన బాటలో మనం ప్రయాణించాలని వనపట్ల గ్రామ సర్పంచ్ రజితా మన్యప్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుద్ధ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ విగ్రహాన్ని సర్పంచ్ రజిత మన్యప్ రెడ్డి ప్రతిష్టించారు .బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మన్యప్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధుని బోధనలను ఆయన మాటలు ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని కోరారు. గ్రామ వాస్తవ్యులు రచయిత కవి వనపట్ల సుబ్బయ్య ఈ బుద్ధ విగ్రహాన్ని గ్రామానికి బహూకరించి మాతో ప్రతిష్ట చేయించడం అభినందనీయమన్నారు. వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ శాంతి స్వేచ్ఛ సమానత్వ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించిన మహనీయుని విగ్రహం ప్రతిష్ఠించి ఆవిష్కరణ అవకాశం రావడం సంతోషమని అన్నారు. బుద్ధుడు ఆచరించిన దానిన బోధించాడు . ఆచరణకు అధిక ప్రాదాన్యతనిచ్చింది బుద్ధుడే అని, రాగ ద్వేషాలకు తావివ్వకుండా సమసమాజం వైపు నడిచిన బుద్ధుని ఈ రకంగా మన గ్రామంలో ఆవిష్కరించుకోవడం అభినందనీయమని అన్నారు. బుద్ధుడిని ఆదర్శంగా తీసుకున్న అశోకుడు బౌద్ధాన్ని ఆచరించి అమలు చేశాడు ఆయన నాటిన చెట్లే ఇవ్వాల మన ఊపిరి. భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో జాతీయ వాక్యంగా "సత్యమేవ జయతే"బౌద్ధంనుండే తీసుకున్నారు. బౌద్ధ ధమ్మ చక్రాన్ని మన భారత జాతీయ పతాకంలో చేర్చారని,భారత జాతీయ చిహ్నం నాలుగు సింహాలు శిల్పంగా తీసుకోబడింది బౌద్ధంనుండే అని అన్నారు. బుద్ధుడు ప్రవేశ పెట్టిన ధ్యానం నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిందని మనశ్శాంతికి దారి చూపుతుందని ప్రపంచం దుఃఖంతో నిండి ఉంది. కోరిక అన్ని దుఃఖాలకు మూలమని కోరికలను జయించడం ద్వారా దుఃఖాన్ని జయించవచ్చని బుద్ధుని అష్టాంగ మార్గాలను పంచశీల సూత్రాలను అనుసరించడం ద్వారా మనసు ప్రశాంతత ఏర్పడుతదని అన్నారు. కపిలవస్తుపురం రాజ కుటుంబంలో పుట్టి, రాజసౌదాన్ని వదిలి భార్య కుమారుడు కుటుంబాన్ని వదిలి. జ్ఞానం కోసం ఏడు సంవత్సరాలకు పైగా అడవిలో మహా తపస్సు చేసి సిద్ధార్థుడు బుద్ధుడయ్యాడని సంపాదించిన జ్ఞానాన్ని 47 సంవత్సరాలు జ్ఞానబోధనలను బోధించారని కుల మతాలకతీతంగా మానవుడు సంఘ పరివర్తనగా నిలిచినప్పుడే బుద్ధోదయానికి సార్ధకతని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కవులు కందికొండ మోహన్, ఎదిరేపల్లి కాశన్న ,ముచ్చర్ల దినకర్ ,కల్వకోలు మద్దిలేటి,టీచర్ లక్ష్మారెడ్డి , మన్యపురెడ్డి ,రాములు , రాజ వర్ధన్ రెడ్డి కురుమయ్య తిరుపతయ్య, కృష్ణయ్య , వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు



ఆయుర్వేద చికిత్సాలయం ప్రారంభం



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలోని సంఘం బండ రోడ్ లో ఆయుషి కేరళ ఆయుర్వేద పంచకర్మ చికిత్సాలయంను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆయుషి కేరళ ఆయుర్వేద పంచకర్మ చికిత్సాలయ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతు వేదిక ప్రారంభం

బిజినేపల్లి :మండలంలోని కారుకొండ గ్రామంలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదికను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారుకొండ గ్రామానికి నేను ఎంతో రుణపడి ఉన్నానని, నా గెలుపునకు ఈ గ్రామం ఎంతో కృషి చేసిందని, అదేవిధంగా ఈ గ్రామానికి సంబంధించిన ప్రతి సమస్యను నాదిగా గుర్తించి అభివృద్ధి చేయుటకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ఈ గ్రామానికి ప్రధానంగా గుడి, బడి ఎంతో అవసరమని, గ్రామ సర్పంచి అదేవిధంగా గ్రామ పెద్దలు తెలపడంతో నేను నాకు ఉన్నటువంటి బడ్జెట్ ద్వారా ముందుగా బడిని, గుడి నిర్మాణానికి వెచ్చిస్తానని తెలిపారు. ఈ గ్రామంలో సర్వం కోల్పోయిన ప్రజలకు నేను ఎల్లవేళలా వెన్నంటే ఉంటూ మీకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మిద్దె శ్రీశైలం, ఎంపీటీసీ నాగమ్మ , మల్లేష్, వట్టెం సర్పంచి అమృత రెడ్డి , వెంకటస్వామి , ఉప సర్పంచి తిరుపతిరెడ్డి , మాజీ సర్పంచి మిద్దె బాలరాజ్ , ఎస్. నిరంజన్ రావు , వెంకట్రావు, మిద్దె సాయిలు , విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో కందనూలు



కందనూలు : నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ప్రభుత్వ నిధుల నుంచి సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ , హైమాస్ట్‌లైట్స్ లను జెడ్పీ చైర్ పర్సన్ బీ శాంతకుమారి రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీశైలం ,గాగ్గలపల్లి గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు , సర్పంచులు , అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెల్దండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-208 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మండల కేంద్రంలోనీ ఆకృతి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 15 సంవత్సరాల తరువాత ఒక చోట చేరి ఒకరికొకరూ యోగక్షేమాలు తెలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని విద్యాబుద్ధులు నేర్పిన ఆ నాటి గురువులు కూడా గుర్తుచేసుకున్నారు.



వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన వాసవీ క్లబ్ సమావేశంలో గౌరవ సభ్యులు హకీం రాజేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా కందురి లక్ష్మణ్, సెక్రటరీగా సంబు. శ్రీను, ట్రెజర్‌గా నామ రాములను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వాస రమేష్ బాబు , పాలాది సాయిబాబు, మిడిదొడ్డి రాధాకృష్ణ, ఆకుతోట మధుబాబు , రమణ , వాస రాఘవేందర్ , కోదండరాములు , గంధం ప్రసాద్ , రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.